


ఒక సుమధుర సందర్భం. దిలీప్ కుమార్‌తో చలం. "మట్టిలో మాణిక్యం"తో క్రైయిమ్ చిత్ర యుగాన్ని ఒక్కతన్ను తన్నాడు!

లేఖలు

కడుపుబ్బ నవ్వుకున్నాం!

మీ (మా) "కాగడా" మా ఊరికివచ్చిన వెంటనే తీసుకొని చదివే వారిలో నేను ప్రథముణ్ణి! ఈసారి కాగడా పత్రికనుచూచి బాగా అలోచించినాను. ఏమైనా కాని వ్రాయాలని వ్రాస్తున్నాను. స్టిల్స్ క్రింద మీ వ్యాఖ్యలు బాగా అతికిపోయిన విధంగా ఇస్తారు. ఎడిటర్స్ మెయిల్‌లోని మీ జవాబులు మమ్మల్ని అంటే యువతరం వారికి ఉబ్బి తబ్బిబ్బైనట్లుంటుంది. కార్టూన్లకు సరిపోయే వ్యాఖ్యలు. సినీ— వ్యాసాలు — విమర్శలు; "ఆరుమాసాల్లో రిటైర్ కావడానికి ఎ. ఎన్. ఆర్ ఆకస్మిక నిర్ణయం" వ్యాసం చదివి తరువాయి 16 వ పేజీలో చూస్తే 5 వ పేజి ఏప్రిల్ ఫూల్ పేజి అనగానే మా ఫ్రెండ్సంతా విరగబడి కడుపు పట్టుకొని నవ్వినామంటే నమ్మండి! ఇలాంటి వార్తలు మీ పత్రికలోనే అందిస్తారని మా ఫ్రెండ్స్ మిమ్మల్ని తలుచుకుంటూ అభినందిస్తారు. మీరు ఇంకా క్రొత్త క్రొత్త వార్తలువేస్తూ మీ పత్రికను ఇంకా దేదీప్యమానంగా చిరకాలం ఆకాశంలో ధృతారగా వెలుగొందాలని ఆశిస్తూన్నాను.

మహమద్ ఆలీ-గుంటకల్.

కాగడాకు జోహార్లు

ఎడిటర్ జీ!

శ్రీ నాగేశ్వర్రావు రిటైర్ అవుతారన్న న్యూస్‌తో బాగా ఏప్రిల్ ఫూల్స్ చేశారు అందర్నీ. ఆ న్యూస్ పెద్ద సంచలనం సృష్టించి చాలా ఆకర్షణకు కారణమైంది. ఆ న్యూస్ (ఏప్రిల్‌ఫూల్) వెయ్యడంలో మీ ఆశయం బ్రహ్మాండంగా నెరవేరింది. అభినందనలు.

దేవదాసు తీస్తున్నారనీ విజయలలితను పార్వతిగా వేశారనీ శ్రీ నాగేశ్వర్రావు చెబుతున్నట్టుగా మీరు వ్రాసిన వాక్యాలూ నాగేశ్వర్రావు రిటైర్‌మెంటు మీద ఎన్. టి. ఆర్. అభిప్రాయ ప్రకటనా సుపర్బ్! యధాతథంగా వార్నే అనుకరించారు మీ వూహలతో. మరోసారి అభినందనలు.

సి. మదనమోహన్ బి. ఏ., వరంగల్.

ఉత్తమ నిర్ణయం

1-4-71 వ తేది కాగడా హెడ్‌లైన్స్ "అక్కినేని ఆరుమాసాల్లో రిటైర్!" చదివిన వెంటనే ఆశ్చర్యపోయాను కాని వారు తీసుకున్న యీ ఉత్తమ నిర్ణయానికి వారిని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. ఒక వైపు ఒక ఉత్తమ నటుని ఆంధ్ర ప్రజలు వదలుకుంటున్నారని అనిపించినా మరియొకవైపు ఈ ఉత్తమమైన ఆయన నిర్ణయం ద్వారా క్రొత్త నటీనటులకు గొప్ప అవకాశములు కలుగగలదు అన్న ఆశా భావం మనలో కలగాలి. అక్కినేనిగారు మనకున్న గొప్ప నటులలో ఒకరు వారు ఎక్కలేని శిఖరాల్లేవు. పోషించని పాత్ర లేదు. అందులోను ఆయన సినీ పరిశ్రమ

Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji St., Madras-17. and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17.



నాగేశ్వర్రావు రానురాను కుర్రాడౌతున్నాడా లేక యీ కాలపు ఆడపిల్లలకు వయసు మళ్ళిన వాళ్ళమీద మోజు పెరుగుతోందా అన్నది విడదీసి నిర్ణయించలేక పోతున్నాం. ఏమైనా సెక్స్ విషయాల్లో నాగేశ్వర్రావు మహా అదృష్ట జాతకుడన్నది మాధవీవారి "సుపుత్రుడు"కూడా స్పష్టంగా ఋజూ చేయబోతోంది!

(6 వ పేజీ తరువాయి)

వాణిశ్రీగారి Free Modulations, Movements-ఇది సినిమా కాదు అనిపించేలా ఉంది- అతి సహజమైన వ్యక్తీకరణ.

Climax, "బోరు" అన్నారు చలపతిగారు. నిజమే!

ప్రస్తుతం వస్తున్న ఫార్ములా క్లైమాక్సు అంటే- సినిమా చివర్లో "శుభం" అని చెప్పబోయే ముందు- ముప్పావు గంటనుంచీ ముష్టి యుద్ధాలు దూసుకుపోయే కారు మోతలు హీరోయిన్ కేకలూ మధ్యలోరివాల్వర్ల రైళ్ళ ఆటంకాలు- చివరికి తప్పకుండా విలన్‌చావడమో హీరోకి బంధువో ఏదో కావడమో హీరో హీరోయిన్లు కలుసుకోడం, ... ఇలా (a+b) సస్పెన్సుకి అలవాటుపడ్డ మన ఆంధ్ర ప్రేక్షకులు, ఇలాంటి పతాక సన్నివేశాన్ని (మూగప్రేమ) ఆదరించకపోవడంలో కించిత్తైనా ఆశ్చర్యం లేదు.

ప్రతి సందులో నున్న డ్రెయినేజి జల్లెడల్లోంచి సాహిత్యపు టావిరి వెచ్చగా వస్తున్న ఈ రోజుల్లో శ్రీ ఆత్రేయ సివి. రమణగారి పాటలు- సమకాలీన సినీ సాహితీ ఎడారిలో ఒయాసిస్సులు.

సేతు, సోమేశ్వరరావు,
సురేష్ అండ్ శ్రీరామ్ హైద్రాబాద్

నుండి విరమించుకునే పూర్వం మరోసారి దేవదాసు పాత్రను పోషించటమనేది గొప్ప సంతోషకరమైన వార్త! అక్కినేనిగారు తీసుకున్న యీ ఉత్తమ నిర్ణయానికి నా హృదయ పూర్వకమైన జోహార్లు.

టి. కె. సంతానం, మధురై-1.

(ఖర్మ! ఖర్మ!....అది ఏప్రిల్‌ఫూల్ న్యూస్ బాబూ! ఇప్పుడైనా గుర్తించి మమ్మల్ని తరింపజెయ్యండి....ఎడిటర్)

"యిమిటేషన్ మానుకోవాలి"

"మనుషులు మారాలి" చిత్రం హీరో యిమిటేషన్ మానకపోతే నిజముగా మనుషులు మారతారు అనే నిజమును ఆయన తెలుసుకొనవలెను. ఆయన నటించిన ప్రతీ చిత్రంలోనూ నాగేశ్వరరావు రామారావు గార్లను యిమిటేషను చేయుచున్నారు అందుకు కారణముగా ప్రేక్షకులు నిజముగా మారతారు అనేడి సత్యం ఆయన తెలుసుకొనవలెను. ఈ సంవత్సరము ఆయన నటించిన మూగప్రేమ, కథా నాయకురాలు చిత్రాలకు ప్రజాదరణ లభించక పోవుట అందులకు నిదర్శనము. హరనాధ్ కృష్ణ రామకృష్ణ మొదలగు వారిలాగ స్వశక్తిపై అధారపడి నటించిన మంచి పేరువచ్చి ఆయన అభిమానులకు కూడ తృప్తి పరచిన వారు అగుదురు. కావున శోభన్‌బాబు తప్పకుండా యిమిటేషన్ మానాలి.


బి. త్రినాధరావు, కాకినాడ.

(9 వ పేజీ తరువాయి)

కనుపిస్తోంది. రాను రాను మన చిత్రాలు సాంకేతికంగా చాలా బావుంటాయన్నది నిస్సందేహం. అభిరుచి గల నిర్మాతలు తెలుగు చిత్రాలలో మున్ముందు కళాత్మక విలువల పెంపొందింప చేసే అవకాశాలు మిక్కుటంగా వున్నాయి" అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన యీసారి తెలుగు సినిమా పరిశ్రమయొక్క ఆర్థిక పరిస్థితిని సింహావలోకనం చేశారు. "ఈనాడు పరిశ్రమ వుండవలసిన ఉచ్ఛస్థితిలో లేకపోవచ్చును. కాని మన నిర్మాతల కృషిలో లోపం లేదు. పరిశ్రమ యీ మాత్రం ఆయినా రాణిస్తున్నదంటే మన నిర్మాతల కృషియే కారణం. ఈనాడు ఫిలిం పరిశ్రమకు ప్రభుత్వం నుంచి పెద్దగా సహాయం లభించటం లేదు. ఏటా ఎన్నో కోట్ల రూపాయల మేరకు ప్రభుత్వానికి వినోదపు పన్ను చెల్లించే ఫిలిం పరిశ్రమకు తగినంత చేయూత లభించకపోవటం దురదృష్టకరం. ఇప్పటికయినా మించిపోయింది లేదు. మున్ముందయినా ఫిలిం పరిశ్రమ ప్రభుత్వ సహాయం విరివిగా పొందాలి. జాతీయీకరణ చేయబడిన బాంకుల ద్వారా పరిశ్రమకు సహాయం అందాలి. మంచి చిత్రాలకు నిరాక్షేపణగా వినోదపు పన్ను మినహాయించాలి" అన్నా రాయన,

లక్ష్మీ ఫిలింస్ వ్యవస్థ యీనాడు మనకున్న బహు చక్కని ఫిలిం పంపిణీ సంస్థలలో ఒకటి. శ్రీ శివరామకృష్ణయ్య వంటి విద్యాధికుల మేధావుల నిర్వహణలో యీ సంస్థ మూడు పూవులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నది. 1968 లో "వీరాంజనేయ" చిత్రంతో చలన చిత్రాల పంపిణీ ఆరంభించిన లక్ష్మీ ఫిలింస్ యింతవరకు 20 చిత్రాలకు పైగా పంపిణీ చేయటం జరిగింది. ఒకటి రెండు తప్ప ఆ చిత్రాలన్నీ కనకవర్షమే కురిపించాయి. ఆ సంస్థ ప్రగతికీ నిజాయితీకి యింతకంటె నిదర్శనం ఏం కావాలి? *



దురుసుగా కనుపించే ఆడపిల్లలు సహజంగా వెన్నలాటి వాళ్ళు. దురుసు తనం వాళ్ళ కష్టపడప్పుడు రక్షగా వుపయోగపడుతూవుంటుంది కూడా. మెడలో జేబురుమాలు సహజంగా మగవాడి క్రిమినల్ టేస్టుకు నిదర్శనం క్రిమినల్స్‌ను అందరాడవాళ్ళూ హర్షించలేరు. విజయలలిత చంద్రమోహన్‌ను బయటకు పొమ్మంటోంది వై. వి. రావు నిర్మిస్తున్న "రివాల్వర్ రాణి"లో. తర్వాత ఘట్టాల్లో రివాల్వర్ ధరిస్తుందేమో చెప్పలేం గాని పైటలో మెరిసే జోడు గుళ్ళను మాత్రం ప్రస్తుతానికి గుర్తించకుండా వుండలేం!